



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

ఆదివారం 11 జనవరి 2026 పేజీలు 8




## అమ్మవారి విరాళాలకు

# టోకరా

400 ఏళ్ల చరిత్ర కలిగిన
మూలవిరాట్లకు రక్షణ కరువు..!!

శ్రీ తిరుపతమ్మ పేరుతో
ప్రైవేటు ఉత్సవ కమిటీ చందాల వసూళ్లు

అమ్మవారి సేవ ముసుగులో
భక్తుల విరాళాలు గోల్ మాల్

చోద్యం చూస్తున్న ఆలయ అధికారులు

వివరాలు 8లో...

పల్లెల్లో...


# పరుగులు పెడుతున్న అభివృద్ధి

5











## కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు

55 ట్యాంకుల ద్వారా 38 గ్రామాల్లోని 12148 నివాస గృహాలకు ఇంటింటికి శుద్ధ జలాల సరఫరా

త్వరలో ప్రారంభోత్సవానికి సన్నాహాలు


ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

4











## సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నేటితరం విద్యార్థినీ విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం ఎస్.వి.ఎల్ క్రాంతి కళాశాలలో విద్యాసంస్థ చైర్మన్ దుట్టా ఉమామహేశ్వరరావు సహకారంతో ఏపీ స్టేట్ బ్యూరో చీఫ్ గరికపాటి సాంబశివరావు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన భోగిమంట వెలిగించారు. బాల బాలికలకు భోగి పళ్ళు పోశారు. విద్యార్థినిలు తెలుగింటి సాంప్రదాయం ఉట్టిపడే పట్టు పరికిణీలతో కళాశాలకు వచ్చి సంక్రాంతి పాటలకు ఆడి పాడి సందడి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగు సంస్కృతికి నిలువుటద్దం అన్నారు. సంక్రాంతి పండుగ వైభవాన్ని నేటి తరానికి తెలియజేసేందుకు న నిర్వాహకులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. నేటి తరం విద్యార్థులు మాతృ భాషను, తెలుగు సంస్కృతిని మరువకూడదన్నారు. భాష నశిస్తే జాతి నశిస్తుందని, అదే క్రమంలో సంస్కృతి, సంప్రదాయాలు కూడా మరుగున పడతాయన్నారు. తెలుగు భాషను, తెలుగు జాతిని కాపాడుకోవడమే సంక్రాంతి పండుగ స్ఫూర్తి అన్నారు. నేటితరం విద్యార్థులు సంస్కృతికి వారసులుగా తమను తాము మలచుకొని తెలుగు భాష ఔన్నత్యాన్ని, తెలుగు జాతి గొప్పదనాన్ని తెలుసుకొని ఆచరించి భావితరాలకు అందించాలని పిలుపునిచ్చారు.

## ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ కాలేజిలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** ఎస్ వి ఎల్ క్రాంతి జూనియర్ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. కాలేజీ ప్రిన్సిపల్ దుట్టా శివరామ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సంక్రాంతి సంబరాలను ప్రిన్సిపల్ దుట్టా శివరామ ప్రసాద్ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. రంగవల్లుల పోటీలు నిర్వహించగా విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని వారి వారి ప్రతిభను కనబరిచారు. అలాగే విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించగా ఈ పోటీలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించగా ఈ ప్రదర్శనలలో విద్యార్థులు పాల్గొని ప్రతిభను కనబరిచారు. సాంప్రదాయ నృత్యాలు వివిధ రకాల ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు.

## శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో శనివారం సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగిమంటలు వేసి సందడిచేశారు. విద్యార్థినిలకు ముగ్గులు, పతంగుల పోటీలు నిర్వహించగా, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినిలు రంగవల్లులను అత్యద్భుతంగా తీర్చిదిద్దారు. చల్లపల్లి ట్రైనీ ఎస్ఐఐ శ్రీలత, ఉపసర్పంచ్ ముమ్మనేని నానిలు ముఖ్య అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. సంస్కృతి సంప్రదాయాలు కనుమరుగవుతున్న తరుణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించటం హర్షణీయమని నిర్వాహకులను అభినందించారు. ముగ్గుల పోటీలకు దేసు వెంకట జయలక్ష్మి, దేసు మాధురి, కొల్లిపర నళిని వరలక్ష్మిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ యార్లగడ్డ శివప్రసాద్, విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావులు పాల్గొనగా, ప్రిన్సిపాల్ పెమ్మసాని రమేష్బాబు, అధ్యాపకులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# జిల్లా పోలీస్ శాఖకు భారీ వితరణ చేసిన లిఖిత ఇన్ఫ్రా అధినేత జీఎస్ రావు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి చెందిన ఇన్ఫ్రా దిగ్గజం లిఖిత ఇన్ఫ్రా లిమిటెడ్ అధినేత గడ్డిపాటి శ్రీనివాసరావు భారీ వితరణ అందచేశారు. కాలం చెల్లిన పోలీస్ వాహనాలతో ఇబ్బంది పడుతున్న రూరల్ ఏరియా పోలీసులకు రూ. కోటిన్నరకు పైగా వెచ్చించి 14 నూతన బొలెరో వాహనాలను కొనుగోలు చేసి అందచేయగా శనివారం జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద ఏలూరు రేంజ్ ఐజీ అడిక్ కుమార్ ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలసి లాంఛనంగా ప్రారంభించారు.. అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని నాగాయలంక గ్రామానికి చెందిన గడ్డిపాటి శ్రీనివాసరావు ఇన్ఫ్రా రంగంలో అడుగుపెట్టి స్వశక్తితో లిఖిత ఇన్ఫ్రా ద్వారా ఆ రంగంలో దిగ్గజంగా ఎదిగారు.. దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఇన్ఫ్రా రంగంలో సేవలందిస్తున్న శ్రీనివాసరావు అవనిగడ్డ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వితరణశీలిగా గుర్తింపు పొందారు.. ఈ తరుణంలో పాత వాహనాలతో పోలీస్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గమనించి ముందుగా అవనిగడ్డ నియోజ్కవర్గంలో ఆరు మండలాలకు బొలెరో వాహనాలు సమకూర్చేందుకు ముందుకు రాగా పెడన, పామర్రు నియోజకవర్గాల్లో కూడా వాహనాల అవసరాన్నీ జిల్లా పోలీసుల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా మొత్తం 13 బొలెరో వాహనాలు అందిచేందుకు ముందుకు వచ్చారు.. మూడు నెలల క్రితం నాలుగు వాహనాలు అందచేసిన శ్రీనివాసరావు శనివారం మిగిలిన 9 వాహనాలను ఎస్పీ కార్యాలయానికి అప్పగించారు.. శనివారం ఐజీ అశోక్ కుమార్ వాహనాలను లాంఛనాల ప్రారంభించి గడ్డిపాటి శ్రీనివాసరావు దాతృత్వాన్ని ప్రత్యేకంగా అభినందించి పోలీస్ శాఖ తరుపున జ్ఞాపికను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు మండలి బుద్ధప్రసాద్, కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఇన్ఫ్రా రంగంలో స్వశక్తితో ఎదిగి సమాజానికి సేవలు చేస్తున్న శ్రీనివాసరావును అభినందించారు.. ఈ వాహనాల్లో 9 వాహనాలు అవనిగడ్డ పోలీస్ సబ్ డివిజన్ కు మిగిలిన వాహనాలు పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాలకు కేటాయించినట్లు ఎస్పీ విద్యా సాగర్ నాయుడు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ వీవీ నాయుడు, మచిలీపట్నం డీఎస్పీ రాజా, సీఐలు యువకుమార్, ఈశ్వరరావు, ఎస్సైలు శ్రీనివాస్, గౌతమ్ కుమార్, దాస్, చాణుక్య, ప్రతాప్ రెడ్డి, దివి ప్రాంత రాజకీయ ప్రముఖులు శీలం అశ్విన్ కుమార్, తుమ్మల చౌదరీ బాబు కోనేరు బలరాం, అడ్లూరి శ్రీనివాసరావు, సుఖవాసీ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ కనెక్షన్లు విస్తృతంగా తనిఖీలు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** విద్యుత్శాఖ విజిలెన్స్ అధికారులు శనివారం చల్లపల్లి మండల పరిధిలోని గ్రామాల్లో గృహాలు, వాణిజ్య సముదాయాల విద్యుత్ కనెక్షన్లను విస్తృతంగా తనిఖీలు చేశారు. కృష్ణాజిల్లా విద్యుత్శాఖ విజిలెన్స్ ఈఈ సిహెచ్. వాసు, ఉయ్యూరు ఈఈ బివి.సుధాకర్ ఆధ్వర్యంలో అధికారులు 27 బృందాలుగా ఏర్పడి 1971 నివాస గృహాలు, 186 వాణిజ్య సముదాయాల్లో విద్యుత్ సర్వీసులను తనిఖీచేశారు. అదనపు లోడు వాడుతున్న 225 సర్వీసులకు రూ.6.44లక్షలు జరిమానాలు విధించారు. విద్యుత్ చౌర్యం చేసేవారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి ఇన్చార్జి ఏడీఈ ఎన్. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉయ్యూరు ఏడీఈ జి.హేమకుమార్, చల్లపల్లి ఏఈ జి. బసవశాస్త్రులు, డివిజన్ పరిధిలోని ఏఈలు, జేఈలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# కిడ్నీ రహిత తిరువూరు లక్ష్యంగా సమగ్ర కార్యాచరణ



**ఏ.కొండూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిని శాశ్వతంగా నివారించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, జనవరి మాసాంతం నాటికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకురానున్నామని, వ్యాధిగ్రస్తులను గుర్తించి నెఫ్రాలజిస్టు సేవల ద్వారా మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పౌష్టికాహారపు కిట్లను పంపిణి చేస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. అలాగే కిడ్నీ రహిత తిరువూరు లక్ష్యంగా సమగ్ర కార్యచరణ తో జిల్లా అధికారులతో కలిసి ముందుసాగుతున్నట్లు కలెక్టర్ లక్ష్మీశా తో కలిసి స్పష్టం చేశారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరువూరు నియోజకవర్గంలోని కిడ్నీ బాధితులు, డయాలసిస్ పేషంట్లకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం శనివారం జరిగింది. ఏ కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్.. జిల్లా కలెక్టర్ లక్ష్మిషా, తిరువూరు ఆర్డీవో మాధురిలతో కలిసి ప్రారంభించారు. తిరువూరు నియోజకవర్గంలో దాదాపు 647 మంది కిడ్నీ బాధితులకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేశారు. నెల రోజులకు సరిపోయే విధంగా 60 మరమరాల ఉండలు, 30 నువ్వులు ఉండలు, అటుకులు, జొన్నపిండి వంటి ఇతర పౌష్టికాహారంతో కిట్స్ పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ, కృష్ణా జలాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని.. జనవరి మాసాంతానికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. కృష్ణా జలాల సరఫరాకు సంబంధించి కొండపల్లి రైల్వేగేటు వద్ద ఏర్పడిన లీకేజ్ సమస్య, ఇతర ప్రాంతాల్లో మరమ్మత్తుల పనులకు రూ. 350 కోట్లు అదనపు నిధులతో పనులు శరవేగంతో జరుగుతున్నాయని.. పనులను పూర్తిచేసి జనవరి చివరినాటికి ప్రతిఇంటికీ కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తిరువూరు నియోజకవర్గ ప్రజల చిరకాల సమస్య అయిన గంపలగూడెం మండలం, కట్టలేరుపై వంతెన నిర్మాణం పనులను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని... ఇందుకు సంబంధించిన డీపీఆర్లు పూర్తయ్యాయన్నారు. సాగర జలాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గతంలో తమ ప్రభుత్వం చింతలపూడి పిట్టవానిపాలెం ఎత్తిపోతల పథకాలను శ్రీకారంచుట్టడం జరిగిందని.. గత ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. తిరిగి మళ్లీ పనులు పూర్తిచేసి సాగర జలాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న పేద కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా కేశినేని ఫౌండేషన్ పనిచేస్తోందని తెలిపారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 647 మంది కిడ్నీ బాధితులకు ప్రతి నెల 7వ తేదీలోపు ఆరు నెలల పాటు పౌష్టికాహారం అందజేస్తామని స్పష్టం చేశారు. మండలాల వారీగా కిడ్నీ బాధితుల కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, అత్యవసర పరిస్థితుల్లో నాయకులు, కార్యకర్తలు వెంటనే స్పందించే వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. కిడ్నీ బాధితులు ఆరోగ్య పరంగా జాగ్రత్తలు తీసుకుంటూ...చెడు అలవాట్లకు దూరంగా వుండాలని సూచించారు. తిరువూరు నియోజకవర్గంలో ఆర్అండ్బీ నిధులతో సుమారు రూ.32 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు ప్రారంభమైనట్లు వెల్లడించారు. ఆర్అండ్బీ, జడ్పీ, పంచాయతీరాజ్ పరిధిలోని రోడ్లను గుర్తించి దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. తిరువూరు నుంచి వెళ్లే నేషనల్ హైవేపై డివైడర్, సెంటర్ లైటింగ్ ఏర్పాటుకు అనుమతులు లభించాయని, రామచంద్రపురం నేషనల్ హైవేలో తక్షణ రిపేర్లు చేపట్టి త్వరలో కొత్త రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విస్సన్నపేటలక్ష్మీపురం నేషనల్ హైవేకు శాశ్వత రోడ్డు మంజూరైందని, పనులు త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. తిరువూరు పట్టణానికి శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.140 కోట్లతో ప్రణాళిక రూపొందిస్తున్నామని, ఇబ్రహీంపట్నం నుంచి నీటి వనరులపై సమగ్ర అధ్యయనం కొనసాగుతోందని ఎంపీ వివరించారు. “కిడ్నీ రహిత ఏ కొండూరు కిడ్నీ రహిత తిరువూరు నియోజకవర్గమే మా లక్ష్యం. ప్రజల ఆరోగ్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధే మా ప్రాధాన్యం” అని ఎంపీ స్పష్టం చేశారు.అలాగే ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలోని ఎ.కొండూరు పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా కిడ్నీ బాధితులకు పౌష్టికాహార కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాధురి, జిల్లా వైద్యాధికారి ఎ.కొండూరు గ్రామ సర్పంచ్ వెంపాటి రజనీ,ఎ.కొండూర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భరోతు ప్లీకా నాయక్, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, ఏపీ స్టేట్ ఆర్గానిక్ సర్టిఫికేషన్ అథారిటీ చైర్మన్ శావల దేవదత్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య, స్టేట్ హౌజ్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె. హుస్సెన్, జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు, బిజెపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ రామచంద్రరావు ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ఎ.రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు..

# మకర సంక్రాంతి సందర్భంగా బీబీజీ గ్రూప్ బంపర్ ఆఫర్..






గుంటూరు, మేజర్ న్యూస్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని, రియల్ ఎస్టేట్ రంగంలోనే మొట్ట మొదటిసారిగా బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ ఒక చారిత్రక ఆఫర్‌ను ప్రకటించింది. కేవలం జనవరి నెలకు మాత్రమే పరిమితమైన ఈ ఆఫర్ ఆంధ్రప్రదేశ్‌లో రియల్ ఎస్టేట్ పెట్టుబడులకు కొత్త నిర్వచనం ఇవ్వనుంది. "ఉచిత రిజిస్ట్రేషన్ నుండి ఉచిత ప్లాట్ వరకు" అనే పేరుతో చేపట్టిన ఈ ప్రచారం, కచ్చితమైన పొదుపుతో పాటు అద్భుతమైన బహుమతిని కూడా అందిస్తోంది. ఈ ప్రాంతంలో పండుగ వేళ లభించే అత్యంత ఆకర్షణీయమైన ఆఫర్లలో ఇది ఒకటిగా నిలుస్తోంది. ఈ ప్రత్యేక సంక్రాంతిలో భాగంగా, జనవరి 2026లో బీబీజీ ప్లాట్‌లో పెట్టుబడి పెట్టే ప్రతి కొనుగోలుదారుడికి ఉచిత రిజిస్ట్రేషన్ సౌకర్యం లభిస్తుంది. ఈ వేడుకను మరో స్థాయికి తీసుకెళ్తూ, బీబీజీ ఒక లక్కీ డ్రాను కూడా ప్రవేశపెట్టింది. ఇందులో ఒక విజేతకు ఉచిత ప్లాట్ లభిస్తుంది. రియల్ ఎస్టేట్ రంగంలోనే మునుపెన్నడూ లేని అపూర్వమైన ఆఫర్‌గా ఇది నిలుస్తోంది. మరిన్ని వివరాల కోసం కస్టమర్లు 2026 జనవరి 9, 10, 11 తేదీలలో విజయవాడలోని క్రెడాయ్ ప్రాపర్టీ షో, ఎ కన్వెన్షన్ సెంటర్‌లోని స్టాల్ నెం. 5ని సందర్శించవచ్చు. ఆఫర్ గురించి మరిన్ని వివరాలను పొందడానికి కస్టమర్లు 040-69032244కు కాల్ చేయవచ్చు లేదా వారి వెబ్‌సైట్: https://amaravati.bbgindia.comని సందర్శించవచ్చు. ఈ ఆఫర్ వేగంగా అభివృద్ధి చెందుతున్న అమరావతి ప్రాంతంలోని మూడు ఎంపిక చేసిన బీబీజీ ప్రాజెక్టులకు వర్తిస్తుంది. బెవర్లీ హిల్స్ కాజా (కాజా), ఫార్చ్యూన్ ఎంపైర్ సిటీ (చలివేంద్రపాలెం), క్యాపిటల్ వెస్ట్ (కొండపావులూరు). అధిక వృద్ధి ఉన్న ప్రాంతాలలో వ్యూహాత్మకంగా ఉన్న ఈ ప్రాజెక్టులు, పక్కా ప్రణాళికతో, పటిష్టమైన మౌలిక సదుపాయాలు, జీవనశైలికి అవసరమైన వసతులతో రూపొందాయి. ఇవి సొంత ఇంటి అవసరాలకు, దీర్ఘకాలిక పెట్టుబడిదారులకు ఎంతో అనువైనవి. అమరావతి ప్రధాన పెట్టుబడి కేంద్రంగా ఎదుగుతున్న తరుణంలో, బీబీజీ అందిస్తున్న ఈ పండుగ ఆఫర్ కొనుగోలుదారులకు రెండు రకాల ప్రయోజనాలను చేకూరుస్తోంది. ఉచిత రిజిస్ట్రేషన్ ద్వారా తక్షణ నగదు పొదుపు, లక్కీ డ్రా ద్వారా ఉచిత ప్లాట్ గెలుచుకునే అవకాశం. ఈ మూడు ప్రాజెక్టులలో పెట్టుబడి పెట్టే మొదటి 100 మంది కొనుగోలుదారుల నుండి లక్కీ డ్రా విజేతను ఎంపిక చేస్తారు. ఇది ఈ ఆఫర్‌కు మరింత ప్రాధాన్యతను, ప్రత్యేకతను చేకూరుస్తోంది. ఈ ఆఫర్ ప్రారంభం గురించి బీబీజీ ఇండియా సీఎండీ ఎం.వి. మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ.. "సంక్రాంతి అంటేనే కొత్త ఆరంభాలకు, సిరిసంపదలకు నిదర్శనం. ఈ పండుగ ఆఫర్ ద్వారా మా కస్టమర్లకు కేవలం ప్లాట్లు మాత్రమే కాకుండా, నమ్మకాన్ని, విలువైన లాభాలను అందించాలని భావిస్తున్నాం. రియల్ ఎస్టేట్ పెట్టుబడిని పారదర్శకంగా, ప్రతి ఒక్కరికీ లాభదాయకంగా మార్చాలన్నదే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. 2006లో స్థాపించబడిన బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ (బీబీజీ), అత్యుత్తమ ప్రణాళికతో కూడిన కమ్యూనిటీలను, ప్రీమియం ల్యాండ్ ఇన్వెస్ట్‌మెంట్ అవకాశాలను అభివృద్ధి చేయడంలో అవార్డులు పొందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ బ్రాండ్. గత 19 ఏళ్లలో బీబీజీ 23 క్లస్టర్లలో 300కు పైగా ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. 24 జాతీయ అవార్డులను అందుకున్న ఈ సంస్థ, 1.8 లక్షల మందికి పైగా సంతృప్తికరమైన కస్టమర్ల నమ్మకాన్ని పొందింది. తద్వారా తెలుగు రాష్ట్రాలలో అత్యంత కస్టమర్ సెంట్రిక్ రియల్ ఎస్టేట్ బ్రాండ్‌లలో ఒకటిగా నిలిచింది.

## శ్రీ సాయి సెంచరీ హై స్కూల్లో ఘనంగా సంక్రాంతి వేడుకలు



వత్సవాయి జనవరి 10 మేజర్ న్యూస్: మక్కపేట గ్రామంలోని శ్రీ సాయి సెంచరీ హై స్కూల్లో శనివారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ కొమరగిరి భరద్వాజ్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ సవిత పర్యవేక్షణలో నిర్వహించబడిన ఈ వేడుకల్లో పిల్లలచే సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటలు ప్రదర్శన చేసారు. భోగి మంటలు వేశారు. ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. న్యాయ నిర్ణయతలుగా సాయి భజన మండలి అన్నపూర్ణ, ఎన్‌కెఆర్ ఫంక్షన్ హాల్ అధినేత నీలమ్మ వ్యవహరించారు. ఫస్ట్ ప్రైజ్ 3116/-, సెకండ్ ప్రైజ్ 2116/-, థర్డ్ ప్రైజ్ 1116/- క్యాష్ ప్రైజెస్ ని పొడుగు రాజేష్, తూములూరి శ్రీకాంత్, సోమా ప్రసాద్, పవన్‌లు గెలుపొందిన వారికీ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాం డెంట్ కొమరగిరి రవీంద్ర భర ద్వాజ్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి ఎంత గొప్పదో మన పండగలు తెలియజేస్తాయని, కులాలకు అతీతంగా జరుపుకునే పండుగల ద్వారా మన మందరం భారతీయులమని చాటి చెప్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## నారా భువనేశ్వరికి 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు - 2025'



విజయవాడ, జనవరి 10, మేజర్ న్యూస్ : భారత డెయిరీ రంగ అభివృద్ధిలో విశిష్ట సేవలకు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి ప్రతిష్టాత్మక 'అవుట్‌స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు - 2025 (ఆంధ్రప్రదేశ్)' లభించింది. ఈ అవార్డును ఇండియన్ డెయిరీ అసోసియేషన్ (ఐడీఏ) సౌత్ జోన్ ప్రదానం చేసింది. డెయిరీ పరిశ్రమ అభివృద్ధిలో ఆమె చూపిన దూరదృష్టి గల నాయకత్వం, రైతుల సాధికారతకు చేసిన విశేష కృషి, డెయిరీ ఎకోసిస్టంపై ఆమె కలిగించిన సానుకూల ప్రభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డు అందజేశారు. ఈనెల 9న కేరళలోని కోజికోడ్‌లోని కాలికట్ ట్రేడ్ సెంటర్, డాక్టర్ వర్గీస్ కురియన్ నగర్‌లో నిర్వహించిన సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్ - 2026 ప్రారంభ సమావేశంలో ఈ అవార్డు ప్రదానం చేశారు. కేరళ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి జే చించు రాణి అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో తమిళనాడు పాల & డెయిరీ అభివృద్ధి శాఖ మంత్రి టీ మనో తంగరాజ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశు సంవర్ధక, డెయిరీ అభివృద్ధి & మత్స్య శాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు పాల్గొన్నారు. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ అధ్యక్షుడు సుధీర్ కుమార్ సింగ్, ఐడీఏ సౌత్ జోన్ చైర్మన్ డాక్టర్ సతీష్ కులకర్ణి, కేరళ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (మిల్మా) చైర్మన్ కేఎస్ మణి హాజరయ్యారు. నారా భువనేశ్వరి నాయకత్వంలో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ స్థిరమైన డెయిరీ అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చి, రైతు వ్యవస్థలను బలోపేతం చేస్తూ, నాణ్యమైన ఉత్పత్తులను వినియోగదారులకు అందిస్తూ పరిశ్రమలో విశిష్ట స్థానాన్ని సంపాదించిందని జ్యూరీ ప్రశంసించింది. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి మాట్లాడుతూ సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్‌లో 'అవుట్‌స్టాండింగ్ డైరీ ప్రొఫెషనల్ అవార్డు2025' అందుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇది హెరిటేజ్ ఫుడ్స్ బృందం చేసిన నిరంతర కృషికి, రైతులు, ఇతర భాగస్వాములతో ఉన్న బలమైన సంబంధాలకు లభించిన గుర్తింపు అన్నారు. నవోన్నతిని ప్రోత్సహిస్తూ, స్థిరమైన విధానాలను అమలు చేస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయాలనే మా సంకల్పానికి ఈ అవార్డు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. ఈ గౌరవం హెరిటేజ్ ఫుడ్స్ బ్రాండ్ ప్రతిష్ఠను మరింత పెంచడమే కాకుండా, ఉద్యోగుల మనోధైర్యాన్ని పెంపొందిస్తూ, డెయిరీ, ఎఫ్‌ఎంసీజీ రంగాల్లో హెరిటేజ్ ఫుడ్స్ అగ్రగామిగా కొనసాగుతున్నదానికి నిదర్శనంగా నిలుస్తోందని తెలిపారు.

## విజయవంతంగా ముగిసిన బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్




గుంటూరు మేజర్ న్యూస్ : బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ 2025, తన అద్భుతమైన ఎడిషన్ తో ముగిసింది. గురుగ్రామ్, జైపూర్, కోల్కతాల వ్యాప్తంగా ఫ్యాషన్ అనుభవాలకు కొత్త ప్రమాణాన్ని నిర్ధారించింది. ఫ్యాషన్ లో ముందు ముందు రాబోయే పరిణామాలకు నాంది పలికే 'ద వన్ ఎండ్ ఓన్లీ (ఒకే ఒక్కటి)'ని సృష్టించిన ఈ టూర్ మూడు వినూత్నమైన కథనాలను సమర్పించింది. ఇవి ఫ్యాషన్ను అనుభవించే, వేడుక చేసుకునే, కల్పన చేసుకునే సరిహద్దులను మరింతగా పెంచాయి. బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ ఫ్యాషన్ ను ఏ విధంగా ప్రగతిపథంలో నడుపుతాయో ప్రతి పట్టణం తన కళ్ళతో తాను స్వయంగా చూసింది. రియల్-టైమ్ లో టెక్నాలజీ, దుస్తులు పరస్పరం మమేకమయ్యే భవిష్యత్విశ్వంలోకి గురుగ్రామ్ ఫ్యాషన్ ను చొప్పించింది. హై-ఆక్టేన్ మోటర్ స్పోర్ట్స్ ఈస్థటిక్స్ తో కలిసి ఫ్యాషన్ ను జైపూర్ ఫాస్ట్ లేన్ లో వడిగా సాగేట్లు చేసింది. కళల పట్ల సాధారణంగా ఉంటూ వచ్చిన ఉద్దేశ్యాలను సవాలు చేస్తూ, వాటిని ఒక సాహసోపేతమైన, అధునాతన రూపంలోకి కోల్కతా మార్చింది.

## మద్రాస్ విశ్వవిద్యాలయంతో శామ్‌సంగ్ భాగస్వామ్యం

విజయవాడ మేజర్ న్యూస్ : భారతదేశపు అతిపెద్ద వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శామ్‌సంగ్, తమిళనాడులో తన ప్రధాన టెక్ ఎడ్యుకేషన్ చొరవ, శామ్‌సంగ్ ఇన్నోవేషన్ క్యాంపస్ ను ప్రారంభించడానికి మద్రాస్ విశ్వవిద్యాలయంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ చొరవ ద్వారా రాష్ట్ర యువతను భవిష్యత్‌కు సిద్ధంగా ఉండే నైపుణ్యాలతో శక్తివంతం చేయాలనే తన నిబద్ధతను శామ్‌సంగ్ మరింత బలోపేతం చేస్తోంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో మద్రాస్ విశ్వవిద్యాలయానికి చెందిన సీనియర్ విద్యావేత్తలు, విద్యార్థుల వ్యవహారాల డాక్టర్ పి. ఎస్. మంజుల, డీన్, స్టూడెంట్స్ అఫైర్స్, డాక్టర్ రీటా జాన్, రిజిస్ట్రార్, డాక్టర్ ఎస్. ఆర్మ్‌స్ట్రాంగ్, సభ్యుడు, వైస్-ఛాన్సలర్ కన్వీనర్ కమిటీ పాల్గొన్నారు.

## కాలిఫోర్నియా బాదంతో సంక్రాంతి వేడుకలకు పోషకాలను జోడించండి



విజయవాడ మేజర్ న్యూస్ : పొంగల్, లోహ్రీ, ఉత్తరాయణ, మాఘ బిహు ఇలా వివిధ రూపాల్లో జరుపుకునే మకర సంక్రాంతి పండుగ కొత్త ప్రారంభాలను సూచిస్తుంది. కుటుంబాలు సాంప్రదాయ వంటకాలు, స్వీట్లు తయారు చేయడానికి కలిసి వచ్చినప్పుడు, కాలిఫోర్నియా బాదంలను చేర్చడం ద్వారా పోషకాహారంతో వేడుకను సమతుల్యం చేసుకునే అవకాశాన్ని అందిస్తుంది. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్ల ప్రత్యేక కలయికతో, బాదం బలాన్ని పెంపొందించడానికి, రోగనిరోధక శక్తిని వృద్ధి చేసుకోవటానికి సహాయపడుతుంది. పోషకాలు అధికంగా కలిగిన బాదం, వేడుకల సమయంలో మొత్తం ఆరోగ్యానికి మద్దతు ఇస్తూ ఆనందాన్ని సమతుల్యం చేయడంలో సహాయపడుతుందని న్యూఢిల్లీలోని మ్యాక్స్ హెల్త్‌కేర్‌లోని డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ పేర్కొన్నారు. ఆయుర్వేద నిపుణురాలు డాక్టర్ మధుమిత కృష్ణన్ మాట్లాడుతూ, పండుగ వంటలకు జోడించగల అత్యంత వైవిధ్యమైన పదార్థాలలో బాదం ఒకటని అన్నారు.

## పల్లెపండుగ 2.0తో సీసీ రహదారుల అభివృద్ధి



ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్ : పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలంలోని కిలేశపురం గ్రామంలో రూ.15 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పల్లెపండుగ 2.0 కార్యక్రమం కింద గ్రామాల్లో విస్తృతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాని మోదీ ఆశీస్సులతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, మరోవైపు పేదల సంక్షేమానికి కృషి చేస్తోందన్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), స్థానిక ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## శ్లోకల పోటిలో ద్వితీయ స్థానం పొందిన లియాన్షిక



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** శ్రీ వెంకటేశ్వర భక్త సంఘం ఆధ్వర్యంలో మచిలీపట్నం బచ్చుపేట వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన శ్లోకల పోటిలో ద్వితీయ స్థానం పొందిన గోపు లియాన్షికకు యోగ్యత పత్రం అందించి అభినందించిన,మచిలీపట్నం డిపో రోడ్డు రవాణా సంస్థ మేనేజర్ పెద్దిరాజులు. లియాన్షిక మచిలీపట్నం మార్కెట్ యార్డు మాజీ చైర్మన్, కృష్ణాజిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మనవరాలు. లియాన్షిక పట్టణంలోని సంస్కృతి పాఠశాలలో ఎల్ కె జి చదువుతుంది.

## హిందూ సమ్మేళనానికి హిందువులంతా పాల్గొనాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరములు పూర్తయిన సందర్భంగా దేశవ్యాప్తంగా సంఘ శతాబ్ది ఉత్సవాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నవి. ఈ సందర్భంగా లక్ష హిందూ సమ్మేళనాలు దేశ వ్యాప్తంగా జరుగుతున్న సందర్భంగా మచిలీపట్నం సర్కిల్ పేట సరస్వతి ఏయుపి పాఠశాల దగ్గర ఆదివారం సాయంత్రం నిర్వహిస్తున్నారు. పెద్ద ఎత్తున జరుగుతున్న హిందూ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా పూజశ్రీ శ్రీశ్రీ శివస్వామి పాల్గుంటున్నారు. ముఖ్య వక్తగా ఆర్ఎస్ఎస్ విభాగ ప్రచారక్ వస్తున్న సందర్భంగా హిందూ బంధువులు అందరూ కుటుంబ సమేతంగా వచ్చి హిందూ సంఘటన శక్తిని చాట వలసినదిగా సర్కిల్ పేట ఆహ్వాన కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామని ఆహ్వాన కమిటీ అధ్యక్షులు కాట్రం కేశవ రామారావు ఆహ్వాన కమిటీ తెలిపారు.

## రామకృష్ణ పబ్లిక్ స్కూల్లో వైభవోపేతంగా సంక్రాంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ డి ఎం హెచ్ ఓ శర్మిష్ట**




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** స్థానిక జవార్ పేట రామకృష్ణ పబ్లిక్ స్కూల్లో సంక్రాంతి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



ముఖ్యఅతిథిగా రిటైర్డ్ డీఎంహెచ్వో శర్మిష్ట పాల్గొన్నారు. చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోశారు. భోగి మంటలు వేసి తెలుగువారి సంప్రదాయాల గురించి తెలియజేశారు. భోగి మంటలు వేసి ఉత్సాహభరితంగా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు కోలాట ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. బాల బాలికల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిటైర్డ్ డిఎంహెచ్ఓ శర్మిష్ట మాట్లాడుతూ తెలుగువారు అత్యంత వైభవంగా నిర్వహించుకునే సంక్రాంతి పండుగ యొక్క విశిష్టతను, సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజెప్పిన రామకృష్ణ పబ్లిక్ స్కూల్ అధినేత సిహెచ్ రామకృష్ణను అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కోలాహలంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించిన సిబ్బందిని రామకృష్ణ పబ్లిక్ స్కూల్ అధినేత రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రతి వ్యక్తికి నడక వలనే సంపూర్ణ ఆరోగ్యం



**పామర్రు మేజర్ న్యూస్:** ప్రతి వ్యక్తి నడక వలన సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని, వయస్సు పెరుగుతున్నా వృద్ధాప్యం కనిపించదని వాకర్స్ క్లబ్స్ అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ పి.రవిరాజు పేర్కొన్నారు. కృష్ణా జిల్లావాకర్స్ నూతన అధ్యక్షులుగా లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు తో పాటు కార్యవర్గం ప్రమాణ స్వీకారం శనివారం జరుగగా అందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి రాజు పామర్రు వాకర్స్ క్లబ్ సేవలను కొనియాడి, నూతన కార్యవర్గం అధ్యక్షులు పామర్తి వెంకట నారాయణ, కార్యదర్శి వై.ఎస్. ఎన్. ప్రసాద్, కోశాధికారి పి.ఎం.ఎస్. ప్రసాద్, డైరెక్టర్లు సీతాల ప్రసాద్, సోమవరపు రామారావు, కేశన రవీంద్ర, ఎన్. త్రివిక్రమరావులను అభినందించారు.

# కిడ్నీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం చర్యలు

**55 ట్యాంకుల ద్వారా 38 గ్రామాల్లోని 12148 నివాస గృహాలకు ఇంటింటికి శుద్ధ జలాల సరఫరా**

**త్వరలో సీఎం, డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి సన్నాహాలు**

**ఎ.కొండూరు మండలంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ వాటర్ ట్యాంక్ ల పరిశీలనలో ఎంపీ కేశినేని శివనాథ్**

**ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో కలిసి పర్యటించిన ఎంపీ.**



**ఏ కొండూరు, మేజర్ న్యూస్ :** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ శనివారం తిరువూరు నియోజకవర్గంలోని ఏ కొండూరు మండలం కోడూరు, పెద్ద తండా గ్రామాల్లో పర్యటించారు. ఆర్.డబ్ల్యు.ఎస్ (గ్రామీణ నీటి సరఫరా) ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేసిన వాటర్ ట్యాంకులను ఆయన పరిశీలించారు. ట్రయల్ రన్ సన్నాహాల్లో భాగంగా ట్యాంకులను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ నిర్మాణం పూర్తయిన వాటర్ ట్యాంకులను 15 రోజుల్లో ప్రారంభోత్సవం చేయడానికి సన్నహాలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా కిడ్నీ సమస్యలకు ప్రధాన కారణమైన కలుషిత నీటికి శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టిందని చెప్పారు. వీటీపీఎస్ కూలింగ్ కెనాల్ నుంచి శుద్ధి చేసిన నీటిని కుదప వరకు, అక్కడి నుంచి విస్సన్నపేట, గంపలగూడెం, ఏ కొండూరు మండలాల్లోని మొత్తం 38 గ్రామాలకు 55 వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేయనున్నట్లు వివరించారు. ఈ పథకం ద్వారా 12,148 నివాస గృహాలకు ఇంటింటికి శుద్ధ జలాలు అందించనున్నామని ఎంపీ తెలిపారు. శుద్ధ జలాల సరఫరా ప్రారంభాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా నిర్వహించాలని భావిస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. అనంతరం ఆర్.డబ్ల్యు.ఎస్ అధికారులతో ఎంపీ కేశినేని శివనాథ్ సమీక్ష సమావేశం నిర్వహించి, నీటి సరఫరా, నిర్వహణ, భవిష్యత్ అవసరాలపై పలు సూచనలు చేశారు. ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో కొడూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు గిరి, జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రాజేశ్వరరావు, జనసేన తిరువూరు నియోజకవర్గ సమన్వయ కర్త మనుబోలు శ్రీనివాసరావు గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎలినేని చంద్రశేఖరరావు, సోసైటీ అధ్యక్షుడు ఎలినేని కృష్ణారావు, యూనిట్ ఇన్చార్జ్ సగుర్తి శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూణావత్తు భీమానాయక్, పెద్ద తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు జరబల గోపరాజు, ఎకొండూరు మండల పార్టీ అధ్యక్షుడు భరోతు ప్లీకా నాయక్, గంపల గూడెం మండలం మాజీ ప్రెసిడెంట్ వీరా రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి ఎ.రమేష్ రెడ్డి, ఎ.కొండూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి జి.రాంప్రసాద్ రెడ్డి, యువనా యకుడు నగేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నేడే వడ్డే ఓబన్న జయంతి

**మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధునకు ఘన నివాళి**



**కృష్ణాజిల్లా స్టాఫ్ రిపోర్టర్ మేజర్ న్యూస్ :** జనవరి 11 తారీఖు వడ్డే ఓబన్న 219వ జన్మదినాన్ని పుర స్కరించుకొని ప్రభుత్వం ఓబన్న జయంతిని అధికా రికంగా నిర్వహిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2025 సంవత్సరం నుండి వడ్డే ఓబన్న జయంతి ను అధికారికంగా జరపటం మొదలుపెట్టింది. వడ్డే ఓబన్న ఎవరు ఆయన గురించి చరిత్ర ఏం చెబుతుందో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. భారతదేశ చరిత్రలో మొదటి స్వాతంత్ర్య సంగ్రా మంలో ముఖ్యమైన ఘట్టం సిపాయిల తిరుగు బాటు. ఈ తిరుగుబాటు కంటే ఒక దశాబ్ద కాలం ముందుగా 1846 లో తెలుగు గడ్డపై ఓ మహత్తర ఉద్యమం పురుడు పోసుకుంది. ఈ ఉద్యమానికి ఊపిరి పోసిన వీరుడు వడ్డే ఓబన్న. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని గడగడలాడించి విప్లవానికి అసమానమైన ఊపిరి పోసిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, సర్వ సైన్యాధ్యక్షుడు వడ్డే ఓబన్న. బ్రిటిష్ వారిపై అలుపెరగని పోరాటం చేసి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించి బ్రిటిష్ మహారాణి కు బ్రిటన్ లో కంటికి కునుకు లేకుండా చేసిన మహోన్నతమైన యోధుడు ఓబన్న. భారతదేశంలోని బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ రెవిన్యూ అధికారాలు హస్త గతం చేసుకొని శాశ్వత శిస్తు విధానాన్ని రాయలసీమలో ప్రవేశపెట్టింది. ఈ శిస్తు వసూలు చేసే బ్రిటిష్ వారు రాయలసీమలో తీవ్ర అశాంతిని నెలకొల్పారు. రాయలసీమలో ప్రజలు పడుతున్న కష్టాలను చూసి బ్రిటిష్ వారిపై తిరుగుబాటు చేసిన మొదటి తరం స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న. నంద్యాల జిల్లా సంజమాల గడ్డపై 1807 జనవరి 11న వడ్డే సుబ్బమ్మ, సుబ్బయ్య దంపతులకు జన్మించారు ఓబన్న. ఈయన చిన్నతనం నుండే సాహసోపేతమైన విద్యలో నిష్ణాతులు, ఓబన్న తండ్రి సుబ్బయ్య తలారిగా విధులు నిర్వహిస్తూ గ్రామీణ రక్షణ వ్యవస్థలో ఉద్యోగిగా పనిచేశాడు. చిన్నతనం నుండే తండ్రితో పాటు పెరిగిన ఓబన్న గ్రామీణ రక్షణ వ్యవస్థ, భౌగోళిక పరిస్థితులపై అపారమైన పట్టు ఉంది. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కు ఓబన్న చిన్నతనం నుండి మంచి స్నేహితుడు. బ్రిటిష్ వారి కాలంలో ప్రజల పడుతున్న కష్టాలను చూసి గోసాయి వెంకన్న అనే గురువు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, వడ్డే ఓబన్న లో దేశభక్తిని రగిలించాడు. కోయిలకుంట్ల పాలెగాళ్లు గా ఉన్న ఉయ్యాలవాడ నరసింహారెడ్డి తన చిన్ననాటి మిత్రుడు అయిన ఒడ్డే ఓబన్న పరాక్రమాన్ని చూసి ఆయనను సర్వ సైన్య అధ్యక్షులుగా నియమించారు. వడ్డెర, బోయ, చెంచులతో ఓబన్న సైన్యం నల్లమడ అడవులు కేంద్రంగా బ్రిటిష్ బలగాలను ముప్పు తిప్పలు పెట్టి శత్రువులకు తన నీడ కూడా దొరకకుండా మెరుపు దాడులు నిర్వహించి ఆంగ్లేయులకు బీతి భావాన్ని కలిగించారు. విదేశీయులైన బ్రిటిష్ వారికి భారత ప్రజల నుండి పన్ను వసూలు చేసే హక్కు లేదని బ్రిటిష్ సైన్యంపై తిరగబడ్డాడు. ఓబన్న వ్యూహరచనలలో భాగమైన అత్యంత ప్రధానమైన గొర్రెల యుద్ధం, ప్రతికూల పరిస్థితులలో కూడా శత్రువులపై మెరుపు దాడి చేయటం వారి రవాణా మార్గాలలో కమ్యూనికేషన్ వ్యవస్థను దెబ్బతీయటంలో ఆయన అసాధారణ ప్రతిభను ప్రదర్శించాడు. 1846 జులై 10న కోవెలకుంట్ల సబ్ ట్రెజరీపై జరిగిన దాడి బ్రిటిష్ పాలకులను దిగ్భాందిని గురి చేయడమే కాక వారిలో వణుకు పుట్టించింది..దీనితో ఆంగ్లేయుల ఆర్థిక మూలాలు దెబ్బతిన్నాయి. బ్రిటిష్ వారు భయంతో వడ్డే ఓబన్న గురించి బ్రిటన్ రాణి కు విన్నవించుకున్నారు. నల్లమల అడవుల అంచున ఉన్న కొండలు, వాగులను, గుట్టలను తన సైనిక రక్షణ కవచాలుగా మార్చుకున్నాడు. ఆధునిక తుపాకుల గర్జనల మధ్య సాంప్రదాయ ఆయుధాలతో ఆయన సైన్యం సాగించిన సమరం బ్రిటిష్ బలగాల్లో భయాన్ని కలిగించాయి. బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశాన్ని పరిపాలించాలంటే తమ కు ఆటంకం కలిగించే ఓబన్న, నరసింహారెడ్డి ఉండకూడదని బ్రిటిష్ రాణి చెప్పడంతో వీరిని పట్టుకోవడానికి కట్టుదిట్టమైన పన్నాగం పన్నారు.

నంద్యాల జిల్లా సంగమాల మండలం గిద్దలూరు ప్రాంతంలో జగన్నాథ కొండ వద్ద బ్రిటిష్ వారికి ఓబన్న సైన్యానికి మధ్య బీకర యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో ఓబన్న అసాధారణమైన ధైర్య సాహసాలను ప్రదర్శించాడు. యుద్ధం గెలిచారు. అయితే బ్రిటిష్ మహారాణి ప్రత్యేక అధికారిని నియమించి ఆంగ్లయ సైన్యంను (కలకత్తా, బొంబాయి, మద్రాస్ నుండి )రాయలసీమకు తరలించి కుటీల పన్నాగంతో ఎట్టకేలకు ఓబన్నను పట్టుకున్నారు. 39 ఏళ్ళ వయసు ప్రాయంలోనే వీరమరణం పొందాడు. ఓబన్న మరణం తో నరసింహారెడ్డి సైన్యానికి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆ తర్వాత నరసింహారెడ్డి ను బ్రిటిష్ సైన్యం పట్టుకొని కోయిలకుంట్ల వద్ద బహిరంగంగా ఉరితీసింది దీనితో మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధులు వడ్డే ఓబన్న, నరసింహారెడ్డి శకం ముగిసింది.

దేశం కోసం ప్రాణాలర్పించిన వడ్డే ఓబన్న మరణం మాత్రం భారతీయులలో స్వాతంత్ర్య కాంక్షను రగిలించింది. భారత స్వాతంత్ర్య చరిత్ర పుటల్లో వడ్డే ఓబన్న కు లభించాల్సిన ప్రాముఖ్యం చాలా కాలం పాటు లభించలేదు. జాతీయ స్థాయి చరిత్రకారులు అధికంగా ఉత్తర భారత తిరుగుబాట్లకే ప్రాధాన్యత ఇవ్వడం వల్ల దక్షిణాదిలో ముఖ్యంగా తెలుగు నేలపై జరిగిన ఈ తొలి విప్లవం మరుగున పడిపోయింది. ఇటీవల కాలంలో ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు జనవరి 11న ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం స్వాగతించదగ్గ పరిణామం.అయితే ఇది కేవలం ఉత్సవాలకే పరిమితం కాకూడదు నగరంలో మొదటి తరం స్వాతంత్ర్య సమరయోధుని విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ఇప్పటికీ రాయలసీమలో వడ్డే ఓబన్న జీవిత చరిత్రను జానపద గీతాలలో ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఆయన జీవిత చరిత్రను ప్రత్యేక మ్యూజియంలో ప్రదర్శించాలి. విశ్వవిద్యాలయాల్లో పరిశోధన పీఠాలను నెలకొల్పడం ద్వారా ఓబన్న కథాంశమును సామాజికంగా గుర్తించి భవిష్యత్తు తరాలకు ఈ వీరగాధను అందించి తద్వారా భావితరాలలో దేశభక్తిని చరిత్ర స్పృహను పెంపొందించాలి.

# యోగా చేయండి ఆరోగ్యంగా ఉండండి



పెడన, మేజర్ న్యూస్ : ప్రతి వ్యక్తి మానసిక ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరుచుకోవాలనుకుంటే యోగ తప్పనిసరిగా చేయాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఏ వి జి ఎస్ ఆర్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు పట్టణంలో గల విశ్వభారతి హైస్కూల్ లో సంక్రాంతి సెలవుల సందర్భంగా ఉచిత యోగా శిక్షణా తరగతులు ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాలు ప్రముఖ యోగా ట్రైనర్ కే ఉషారాణిచే నిర్వహించబడుతున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఆర్ ప్రసాద్ (గౌరీ) మాట్లాడుతూ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడే యోగా శిక్షణ తరగతులు విద్యార్థులు అందరూ నేర్చుకుని తరువాత మంచిగా సాధన చేస్తూ నిత్యకృత్యంగా మార్చుకుని మంచి ఆరోగ్యాన్ని పొందాలన్నారు. నాగరవి మాట్లాడుతూ సంక్రాంతి సెలవులలో ది10.01.2026 (శని వారం) నుండి ప్రతి రోజు ఉదయం గం 7.30 ని॥లు ల నుండి గం 8.30ని॥లు వరకు ప్రముఖ యోగ ట్రైనర్ కె ఉష చే నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఉచితయోగాశిక్షణాతరగతులను ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని కోరారు. అనంతరం ట్రైనర్ కె ఉష మాట్లాడుతూ....యోగా పురాతనకాలమునుండే ఉన్నదిఅని,యోగ పుట్టినిల్లు భారత దేశం అని, భారత దేశ సనాతన ఆచార వ్యవహారాలు ప్రతిబింబించే విద్య యోగా అని పేర్కొన్నారు.ప్రతి రోజు యోగ సాధన ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. విద్యార్థులు జ్ఞాపకశక్తిని, ఏకాగ్రతమెరుగు పరచుకోవడంకి యోగా ఎంతగానో ఉపయోగపడుతుంది అని చెప్పారు. యోగా శిక్షణ కావలనుకునే వారు, విశ్వభారతిహైస్కూల్లో నేరుగా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో ప్రధాన కార్యదర్శి కాగిత శంకర సాంబశివరావు, కోశాధికారి కొట్టు కోటేశ్వరరావు, అబ్దుల్ కుర్షిద్ బేగం,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ శ్రేణులతో అభిమానులతో బండి రామకృష్ణ ఆత్మీయ సమావేశం



మచిలీపట్నం మేజర్ న్యూస్ : మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని 30వ డివిజన్ కాలేఖాన్ పేట జనసేన నాయకులు కరింశెట్టి త్రినాథ్ నివాస గృహ ప్రాంగణంలో డివిజన్ ఇంచార్జ్ ఏరువ హేమశ్రీ, కూనపరెడ్డిసురేష్ ఆధ్వర్యంలో జనసైనికుల ఆత్మీయ తేనేటి విందు సమావేశం నిర్వహించారు. మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకృష్ణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని జనసేన పార్టీకి సహకారం అందించి సేవా కార్యక్రమాలకు చేయూతనిచ్చిన పలువురు జనసేన పార్టీ అభిమానులను పార్టీ కండువాలను కప్పి జనసేన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు క్రియాశీలకంగా జనసేన పార్టీ సభ్యత్వం స్వీకరించి జనసేన పార్టీ అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. రామకృష్ణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వ పాలన పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో వచ్చేవారిని స్వాగతిస్తామని తెలిపారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వర్గాలకు ప్రభుత్వ పథకాలు అందెల ప్రణాళికలు రూపొందించి ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పెన్షన్ ప్రతి నెల ఒకటో తేదీన అందించడం, మహిళల కొరకు ఉచిత బస్సు,ప్రయాణం తల్లికి వందనం ద్వారా ఎంతమంది పిల్లలు ఉన్నా వారందరికీ అందించడం సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అనేక సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వం అందిస్తున్నారు.పంచాయతీరాజ్ వ్యవస్థ ను పవన్ కళ్యాణ్ బలోపేతం చేస్తూ గ్రామాలన్నీ మౌలిక వసతులతో తీర్చిదిద్దుతున్నారని, భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వంలో ముందుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడుగడ్డం రాజు,క్లస్టర్ ఇంచార్జ్ కొండా మేస్త్రి, డివిజన్ ఇన్చార్జిలు ఉడుముల బుజ్జి,గుణ్ణంవాసు, ఏరువ శ్రీనివాస్, రాఘవేంద్ర,బీ రంసుదర్శన్, వడ్డి చిరంజీవి చలమల శెట్టిరమేష్, చింతలవంశి, హనుమ కొండసాయి, కొండవీటి ప్రభాకర్ పలువురు జనసేన పార్టీ అభిమానులు జన సైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.

# పల్లెల్లో పరుగులు పెడుతున్న అభివృద్ధి



### ఎమ్మెల్యే వసంత

విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ : పల్లెపండుగ 2.0తో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో రూ.1.35 కోట్ల అంచనా వ్యయంతో సిమెంటు రహదారుల నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ పల్లెపండుగతో గ్రామాల్లో సంక్రాంతి పండుగ ముందే వచ్చిందన్నారు. అభివృద్ధిపై ప్రభుత్వ నిబద్ధతకు పల్లెపండుగ నిదర్శనమన్నారు. మరో వైపు పేదల సంక్షేమానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తోందన్నారు.పల్లెపండుగతో కొన్ని గ్రామాల్లో నూటికి నూరుశాతం సిమెంట్ రహదారుల నిర్మాణం పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల ఆకాంక్షలు, వారి ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని దార్శనికులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో పయనింప చేస్తున్నారని అన్నారు. మైలవరం నియోజకవర్గంలో రూ.6 కోట్లతో పల్లెపండుగ 2.0 కార్యక్రమం అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో ఇబ్రహీంపట్నం మండలానికి రూ.70 లక్షలు, జి.కొండూరు మండలా నికి రూ.70 లక్షలు, మైలవరం మండలానికి రూ.1.50 కోట్లు, విజయవాడ రూరల్ మండలానికి రూ.1.85 కోట్లు, రెడ్డిగూడెం మండలానికి రూ.1.20 కోట్లు కేటాయిం చినట్లు వెల్లడించారు. మైలవరం నియోజకవ ర్గంలో 29 హెల్త్ సెంటర్ల నిర్మాణానికి రూ.9.35 కోట్లు కేటాయించినట్లు వెల్లడించా రు. గొల్లపూడి గ్రామ అభివృద్ధికి రూ.2.30 కోట్లు మండల నిధుల నుంచి మంజూరు చేసినట్లు వెల్లడించారు. గొల్లపూడి సమగ్రాభి వృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి రూ.15 కోట్ల డి.ఎం.ఎఫ్ నిధులకు ప్రతిపాదనలు పంపామని చెప్పారు. అనంతరం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి సహాయం చెక్కులు నలుగురు బాధితులకు అందజేత



జి.కొండూరు మేజర్ న్యూస్ : జి.కొండూరు మండలం, మునగపాడు గ్రామానికి చెందిన మారెళ్ళ కోటి రెడ్డి 29,174/-, కోనా లక్ష్మి కాంతం 70,927/-, నూనావత్ బుజ్జి 25,000/, చిన్నాల వెంకయ్య 37,100/ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా, శని వారం మంజూరైన రూ 1,62,201/- రూపాయల చెక్కులను మైలవరం శాసన సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ ఆదేశాల మేరకు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంకా నాగేశ్వరరావు (నాని), తెలుగుదేశం మునగపాడు గ్రామశాఖ అధ్యక్షులు చిట్టెం వెంకటేశ్వర రావు, కార్యదర్శి భూక్యా సాంబశివరావు, మాజీ మండల పార్టీ ఉపాధ్యక్షుడు చెరువు మాధవరం త్రిమెన్ కమిటీ సభ్యులు రామిశెట్టి శ్రీనివాసరావు,1 వార్డ్ మెంబర్ నూనావత్ స్వామి, జనసేన మండల కమిటీ మెంబర్ లేళ్ళ మహేష్,జనసేన గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మారెళ్ళ భాస్కరరావు, తెలుగుదేశం గ్రామ సీనియర్ నాయకులు యన్నం జనార్ధన్ రెడ్డి, కామెళ్ళ ఇశ్రాయేలు, బూత్ కన్వినర్ శేషురెడ్డి కూటమి నాయకులు పాల్గొన్నారు.



### లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ఆధ్వర్యంలో
## రోగులకు పండ్లు, రొట్టెలు వితరణ

పెడన, మేజర్ న్యూస్: లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ఆధ్వర్యంలో శనివారం ఉదయం లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన హంగర్ రిలీఫ్ వీక్ కార్యక్రమములో భాగముగా రెండవరోజుసేవాకార్యక్రమముగా పట్టణంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టు పంపిణీచేయడం జరిగింది అని లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన అధ్యక్షులు బెజవాడనాగరాజు తెలిపారు.ఈ మేరకు పట్టణంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ వి.వి.పి.యస్ఆంజనేయులు పిలుపుమేరకు హంగర్ సర్వీస్ వీక్లోభాగంగా రెండో రోజు సేవా కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ట్రెజరర్ మామిడి వెంకట వర ప్రసాద్ వారి సహకారంతో పెడన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన కోశాధికారి మామిడి వెంకట వర ప్రసాద్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ద్వారా పేద ప్రజలకు విద్యా, వైద్య,ఆరోగ్యం, సంక్షేమ సంబంధ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు. సేవచేయాలన్న ఆలోచన ఉన్న ప్రతి ఒక్కరు లయన్స్ క్లబ్ లో చేరి లయన్స్ క్లబ్ ఆఫ్ పెడన ద్వారా సేవ చేయవచ్చునని కోశాధికారి వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ వెంకటరావు, క్లబ్ సర్వీస్ చైర్మన్ రాయన రాజకుమార్,క్లబ్ మెంబర్ షిప్ చైర్మన్ పి.పైడేశ్వరరావు, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ సి.హెచ్.అప్పారావు,లయన్స్ క్లబ్ సేవాదళ్ సభ్యులు జంపాన శ్రీను, ఆకురాతి కృష్ణ మోహన్, కొల్లిపర రాము తదితరులు పాల్గొన్నారు.

## 'న్యూ సెల్టోస్'ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యార్లగడ్డ



విజయవాడ రూరల్, మేజర్ న్యూస్ : మండలం నిడమానూరులో ఉన్న 'కియా కాసా' షోరూమ్లో సరికొత్త 'న్యూ సెల్టోస్' కారు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసి షో రూమ్ ఎండి భగత్తో కలిసి కొత్త మోడల్ కారును మార్కెట్లోకి విడుదల చేశారు. ముందుగా షోరూమ్ ప్రతినిధులతో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి న్యూ సెల్టోస్ కారును ఆవిష్కరించిన ఆయన, స్వయంగా కారులో కూర్చుని అందులోని అత్యాధునిక సాంకేతికత, భద్రతా ప్రమాణాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ఈ షోరూమ్ ద్వారా సుమారు 700 మందికి ఉపాధి కల్పిస్తున్న షోరూమ్ అధినేత భగత్ ను అభినందించారు. గన్నవరం నియోజకవర్గం కార్ షోరూమ్లకు, ఇతర వ్యాపారాలకు అత్యంత అనువైన ప్రాంతమని ఆయన పేర్కొన్నారు. పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్న ఆయన, 'నో చందా.. నో దందా' నినాదంతో ఎటువంటి అవినీతికి తావులేకుండా పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. చంద్రబాబు నాయుడు కియా సంస్థను రాష్ట్రానికి తీసుకువచ్చిన తర్వాత భారతదేశంలో అది ఐదవ అతిపెద్ద మార్కెట్ గా ఎదిగిందని, అదే రీతిలో ఈ కొత్త సెల్టోస్ మోడల్ కూడా విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షో రూమ్ నిర్వాహకులు ప్రీతి, శృతి, రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడు హిందూ సమ్మేళనంను విజయవంతం చేయండి

పామర్రు మేజర్ న్యూస్ : రాష్ట్రీయ స్వయం సేవక సంఘ్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా పామర్రు మండల హిందూసమాజముచే ఈనెల 11వ తేదీన పామర్రులో హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మచిలీపట్నం రోడ్ లో ఉషోదయ సూపర్ మార్కెట్ ఎదురుగా గల బైసాని నాగేశ్వరరావు స్థలం లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున ప్రతి ఒక్క హిందూ బంధువు కుల, వర్గ స్థాయి భేదాలు మరిచి స్వచ్ఛందంగాగా వేల సంఖ్యలో హిందువు బంధువులందరు హాజరై హిందూ సమ్మేళనమును విజయవంతం చేయవలసిందిగా పామర్రు హిందూ సమాజం తరఫున విజ్ఞప్తి చేశారు.

## విజయవాడలో అరుదైన శాస్త్ర చికిత్స వైద్యం...



**విజయవాడ మేజర్ న్యూస్** : నాగమణి అనే పేషంట్ కైకలూరు వాస్తవ్యులు రక్త స్రావం ఎక్కువగా జరిగిందని కైకలూరు వైద్యురాలు జ్యోతిని సంప్రదించగా పొట్ట అంతా పెద్దగడ్డ పెరిగిందని తెలిపగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ, గాంధీ నగర్‌లో ఉన్నా భార్గవ్ ఎండో క్రైన్ అండ్ గాయత్రి షి కేర్ హాస్పిటల్‌ను సంప్రదించారు. ఇక్కడ హాస్పిటల్ లో అన్ని పరీక్షలు చేసి జనవరి 8న వైద్యులు గాయత్రి,సునీత, డాక్టర్ విజయ శంకర్ లు కలిసి 5.5 కేజీల గడ్డను "మినిమల్ మోర్బిడిటి కీ హోల్ ఆపరేషన్" ద్వారా రక్తం అవసరం లేకుండా ఈ ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. ఈ ఆపరేషన్ తరువాత పేషెంట్ చాలా ఆరోగ్యంగా ఉందని వైద్యులు తెలిపారు..

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న కూటమి

### కాచవరంలో సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన



**ఇబ్రహీంపట్నం మేజర్ న్యూస్** : మండలంలోని కాచవరం గ్రామంలో రూ. 15 లక్షల ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నిధులతో నిర్మించనున్న సిమెంట్ రహదారుల నిర్మాణానికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా పల్లెపండుగ 2.0 పనులకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇటు సంక్షేమంతో పాటు అభివృద్ధి రెండు కళ్ళుగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సీఎం చంద్రబాబు పాలన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), ఎన్డీఏ కూటమి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వెయ్యి ఏళ్ల పోరాటానికి ప్రతీకగా సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ 2026



**పామర్రు మేజర్ న్యూస్** : భారతీయ ఆత్మగౌరవానికి సోమనాథ్ ఆలయం చిరస్థాయి చిహ్నం అని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు ముదునూరు శివకృష్ణ పేర్కొన్నారు. సోమనాథ్ ఆలయం చరిత్ర వెయ్యి సంవత్సరాలకు పైగా ఉందని అటువంటి ఆలయానికి సంబంధించి ఈ నెల 11వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సోమనాథ్ ఆలయంలో సహస్ర సంకల్ప యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంవత్సరం పొడవునా సోమనాథ్ స్వాభిమానపర్వ్‌ను అధికారికంగా ప్రకటించనున్నారని తెలిపారు. పామర్రు శివాలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం శివకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నిడుమోలు కైలాసం, భాజపా మండల కార్యదర్శి బొగ్గవరపు సాయిబాబా (గురు స్వామి), బొమ్మారెడ్డి భాస్కరరెడ్డి, పూసం ప్రభాకరరెడ్డి, పాములూరి సత్యనారాయణతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో మంత్రి అనగాని పుట్టినరోజు వేడుకలు



చల్లపల్లి,మేజర్ న్యూస్ : రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పుట్టినరోజు వేడుకలు చల్లపల్లిలో ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు ఆధ్వర్యం లో జరిగిన కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, స్వచ్ఛాంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ బోలెం నాగమణి, టీడీపీ నేతలు మోర్ల శివ, షేక్ నబీఘోరి, వేముల హరికృష్ణ, ఉప్పల సాంబశివరావు, జన్ను నాంచారయ్య,పఠాన్ జిలానీ, మేడికొండ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభం



**విజయవాడ మేజర్ న్యూస్** : వన్ టౌన్ విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ను తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ లాంచనంగా ప్రారంభించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా విజయవాడ నగరవాసుల కోసం ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.. ఏ విధమైన లాభా పేక్ష లేకుండా ప్రజలకు వినోదాన్ని అందించేందుకు ఎగ్జిబిషన్ నిర్వహించడం ప్రశంసనీయమని ఆయన కొనియాడారు. విద్యాధరపురం లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు టీ డీ జనార్ధన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఎగ్జిబిషన్ను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఎగ్జిబిషన్లో ఏర్పాటుచేసిన పలు రకాల స్టాల్స్ ను ఆయన పరిశీలించారు. జియో సర్కస్ను కొద్దిసేపు వీక్షించి ఆనందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ నగర ప్రజలకు సంక్రాంతి పండుగ సందర్భంగా వినోదాన్ని అందించేందుకు వైష్ణవి గ్రేట్ ఫెయిర్ ఎగ్జిబిషన్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. నగర ప్రజలంతా సంక్రాంతి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నగరవాసులకు వినోదాన్ని అందించేందుకు ఏ విధమైన లాభా పేక్ష లేకుండా ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. నగర ప్రజలు ఎగ్జిబిషన్లో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం స్థానిక బిజెపి నాయకులుబిమైలవరపు దుర్గారావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటే ప్రజలందరూ సంతోషంగా జరుపుకునే పండుగని ఆ పండుగను దృష్టిలో ఉంచుకొని నగరవాసులకు వినోదాన్ని ఆహ్లాదాన్ని అందించేందుకు వైష్ణవి ట్రేడ్ ఫెయిర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ ఎగ్జిబిషన్లో వీక్షించాలని ఆయన కోరారు. అనంతరం ఎగ్జిబిషన్ నిర్వాహకులు గోపీనాథ్ మాట్లాడుతూ ఎగ్జిబిషన్కు వచ్చే చిన్నారుల కోసం జెయింట్ విల్ కొలంబస్ టోరాటోరా బ్రేక్ డాన్స్ ఆట వస్తువుల స్టాల్స్ ఏర్పాటు చేశామన్నారు. మహిళల కోసం కలంకారి ఉత్పత్తులు కలకత్తా జైపూర్ ఢిల్లీ మహారాష్ట్ర చేనేత కళాకారులు తయారుచేసిన ఉత్పత్తులను ఎగ్జిబిషన్లో ప్రదర్శిస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ ఏడాది నగర వాలసుల కోసం ప్రత్యేకంగా జియో సర్కస్ ఏర్పాటు చేశామని ఈ సర్కస్ నగర వాసులను కనువిందు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. సంక్రాంతి పండుగను నగర ప్రజలు తమ ఎగ్జిబిషన్ ప్రాంగణంలో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని వారు కోరారు. విలేకరుల సమావేశంలో ఎగ్జిబిషన్ నిర్వాహకులు అడపా ప్రభాకర్, వెంకటేష్,నారాయణరావు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో హౌస్ ఆఫ్ హలీమ్ ప్రారంభం

### ఇకపై ప్రతి రోజు హలీం



**విజయవాడ మేజర్ న్యూస్** : రంజాన్ మాసంలో అందరూ ఇష్టపడి ఆస్వాదించే హలీమ్ విజయవాడ వాసులకు నిరంతరం అందించేందుకు పటమట బందర్ రోడ్డు జెడి నగర్ వద్ద హౌస్ ఆఫ్ హలీమ్ పేరిట సరికొత్త రెస్టారెంట్ సిద్ధమైంది. హౌస్ ఆఫ్ హలీమ్ ను స్వచ్ఛందర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి ప్రారంభించారు. అనంతరం ఆయన హలీమ్ రుచిని ఆస్వాదించారు. అనంతరం పట్టాభిరామ్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఇప్పటికే సత్తిబాబు కోడి పలావ్ పేరుతో రెస్టారెంట్ను నెలకొల్పి విజయవాడ వాసుల ఆదరాభిమానాలు పొందిన చైతన్య ప్రస్తుతం హలీమ్ రుచులు అందించేందుకు హౌస్ ఆఫ్ హలీమ్ ఏర్పాటు చేయడం ముదావహమన్నారు. రంజాన్ మాసంలో మాత్రమే లభ్యమయ్యే హలీమ్ నిరంతరం అందించే విధంగా ఈ రెస్టారెంట్ ప్రారంభించారని తెలిపారు. హైదరాబాద్ రుచికి ఏమాత్రం తగ్గకుండా ఇక్కడి హలీమ్ పోటీ పడుతోందని చెప్పారు. కుటుంబ సమేతంగా వచ్చి కూర్చుని హలీమ్ రుచిని ఆస్వాదించేందుకు అందంగా ఆహ్లాదకరమైన రీతిలో యాంబియన్స్ తీర్చిదిద్దారని ప్రశంసించారు. సత్తిబాబు కోడి పలావ్ తరహాలోనే హౌస్ ఆఫ్ హలీమ్ కూడా విజయవాడ వాసుల ఆదరణ పొందగలదన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు. అనంతరం హౌస్ ఆఫ్ హలీమ్ అధినేత చైతన్య మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో రుచికరమైన హలీమ్ అందించేందుకు ఎంతో పరిశోధన చేశామని చెప్పారు. పర్షియన్ తరహాలో ఎంతో రుచిగా 60 రకాల దినుసులను వినియోగించి ఎనిమిది గంటల పాటు శ్రమించి రూపొందించే ఈ హలీం విజయవాడ వాసులకు నచ్చుతుందని అభిప్రాయపడ్డారు. కాగా తొలి రోజునే పెద్ద సంఖ్యలో హలీం ప్రియులు కొనుగోలు చేసేందుకు తరలివచ్చారు.

# మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్ర నిర్వీర్యంపై నేడు నిరాహార దీక్ష

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చి విబి రాంజీ గా పేరు మార్చడం ఖండించిన బొర్రా కిరణ్



**కొండపల్లి మేజర్ న్యూస్** : మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ను రద్దు చేసి కేంద్రం విబి రాంజీ అను కొత్త చట్టాన్ని ఖండిస్తూ నేడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో ఆదివారం ఉదయం 10 గం లకు నిరాహార దీక్ష :ఆనాటి యూపీఏ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు మన రాష్ట్రము అనంతపురం జిల్లా బండ్లపల్లి గ్రామం లో ప్రధాని మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ, వైస్ రాజశేఖరరెడ్డి తో ప్రారంభించి ఎంతో మంది నిరుపేదలకు ఉపాధి కల్పించి వారి కుటుంబం లను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్మహాత్మా గాంధి పేరు ను తప్పించటం కోసమే కొత్త పథకాన్ని సృష్టించిన మోడీ ప్రభుత్వం, ఈ దేశం కోసం పోరాటం చేసి స్వాతంత్ర్యం ను తీసుకొచ్చిన జాతీపిత గాంధీ పై ద్వేషం పెంచుకున్న బీజేపీ ప్రభుత్వం,వారికీ సహకరిస్తున్న వారి కూటమి నాయకులుఅలాంటి పథకాన్ని మోదీ ప్రభుత్వం ఉపాధి హామీకూలీల హక్కులను దోచి కార్పొరేట్ సంస్థలకు అప్ప చెప్పే దిశగా పయనిస్తున్న ఈ మోడీ ప్రభుత్వంఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా కిరణ్ మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ ఉపాది హామీ పథకమును కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేయడంపై ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు రేపు విజయవాడ గాంధీ నగర్ ధర్నా చౌక్ లో ది : 11/01/2026 ఉదయం 10 గం లకు నిరాహార దీక్ష మొదలు అవుతుంది అనిబొర్రా కిరణ్ అన్నారు.మోదీ ప్రభుత్వ పనితీరు (ట్రాక్ రికార్డు) ఉపాధి హామీ పథకంపై వారి దురుద్దేశాలను స్పష్టంగా చూపుతోంది ఎంజిఎన్ ఆర్ ఇ జి 20 సంవత్సరాలుగా భారతదేశ కార్మికుల జీవనాధారం అని అన్నారు.కోవిడ్-19 మహమ్మారి సమయంలో, మోదీ ప్రభుత్వ అప్రణాళికాబద్ధ లాక్ డౌన్ కారణంగా లక్షలాది వలస కార్మికులు స్వగ్రామాలకు తిరిగి వెళ్లి పని లేకుండా పోయినప్పుడు, ఎంజిఎన్ఆర్ఈజీఏ 4.6 కోట్ల కుటుంబాలకు ఉపాధి కల్పించింది.2006లో అమలు ప్రారంభమైనప్పటి మొత్తం 180 కోట్లకు పైగా పని దినాలు సృష్టించబడ్డాయి.గ్రామ చెరువులు, గ్రామీణ రహదారులు వంటి దాదాపు 10 కోట్ల ఆస్తులు ఎంజిఎన్ఆర్ఇ జిఏ కింద నిర్మించబడ్డాయ మోదీ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మార్పులు మీ రాజ్యాంగబద్ధమైన ఉపాధి హక్కుపై దాడి అని అన్న బొర్రా కిరణ్.గతం లో రాష్ట్రము 10 శాతం భరిస్తే ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం లు అభిప్రాయం లు తీసుకోకుండా ఏక పక్ష నిర్ణయం తో 40 శాతం భరించాలి అని చట్టం చేసిన కేంద్రం.దీనిపై రాబోయే రోజులు లో నిధులు లేక ఈ విబి రామ్ జి అను పథకం ను అమలు చేయలేక రాష్ట్రాలు పేదలకు ఉపాధి కల్పించలేక విఫలం అయ్యే పరిస్థితి వుంది అని అన్నారు.ఇప్పటి కి అయినా బాబు, పవన్ల్ పాత పథకాన్నే కొంసాగించాలని మోడీ ని డిమాండ్ చేసి ఉపాధి హామీ కూలీల ను కాపాడాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో అక్కల ప్రసాద్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు వేముల శ్రీనివాస్, ఎస్సీ సెల్ నాయకులు ఆర్ ప్రకాష్ లు తదితరులు పాల్గొన్నారు.

# చూడముచ్చటగా మూడో రోజు ఆవకాయ్..

**సంప్రదాయ కళల సోయగంతో అలరిస్తున్న ఉత్సవాలు**

**వినోదంలో విజ్ఞానాన్ని రంగరించి అందించిన కార్యక్రమాలు**

**కళాకారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు**



**ఎన్‌టీఆర్ జిల్లా, జనవరి 10, మేజర్ న్యూస్ :** సినిమా, సంస్కృతి, సాహిత్యాల సమ్మేళనంగా కొనసాగుతున్న ఆవకాయ్.. అమరావతోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం ఉదయం నుంచి భవానీ ద్వీపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ వేడుకలు సందర్శకులకు కళా రుచితో పాటు జ్ఞానాన్నీ పంచాయి. కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కూడా పాల్గొని.. కళాకారులను అభినందించారు.

ఈ సందర్భంగా నిర్వహించిన 'కథా కాలక్షేపం స్టోరీ అవర్' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా తెలుగు కథ చెప్పే కళ, భావవ్యక్తీకరణ, శ్రవణానందంతో పాటు ఆలోచనలకు పదును పెట్టే విధానం ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. కథ చెప్పడం అనేది కేవలం వినోదం మాత్రమే కాకుండా, తరతరాలకు సంస్కృతి, విలువలు, జీవనతత్వాన్ని అందించే శక్తివంతమైన మాధ్యమమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. బాలల నుంచి పెద్దల వరకు అందరికీ ఆసక్తికరంగా



రూపొందించిన కథనాలు విజ్ఞానాన్ని అందించాయి. అదేవిధంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాలు, నగాడా శిక్షణ శిబిరం నిరంతర ఉత్సాహంతో సాగి ప్రేక్షకుల్లో అపూర్వమైన ఉల్లాసాన్ని నింపాయి. భారతీయ సంప్రదాయ వాయిద్యాలలో నగాడాకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఉత్సవాలు, జాతరలు వంటి కార్యక్రమాల్లో నగాడా వాయిద్యం శుభారంభానికి, శౌర్యానికి ప్రతీకగా వినిపిస్తుంది. గట్టిగా, గంభీరంగా మార్మోగే దీని ధ్వని ప్రజల్లో ఉత్సాహాన్ని, ఐక్యతను పెంపొందిస్తుంది. నగాడా వాయిద్యం, నైపుణ్యంతో కూడిన తాళబద్ధమైన లయతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ వాయిద్య సంప్రదాయం భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదలో ఓ భాగం. ఉత్సవాల్లో భాగంగా పపెట్ మేకింగ్ చిన్నారులకు వినోదపు విందును అందించింది. ఈ బొమ్మల చరిత్ర, ప్రాధాన్యత, ముడి పదార్థాల ఎంపిక, డిజైన్ తయారీ, రంగుల వినియోగం, కదలికల అమరిక వంటి అంశాలపై నిపుణులచే సమగ్ర శిక్షణ అందించారు. సంప్రదాయ కళారూపమైన బొమ్మల కళను పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు పరిచయం చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కళాత్మక కార్యక్రమాలు మన చారిత్రక వారసత్వ సంపద ఔన్నత్యాన్ని చాటిచెప్పడమే కాకుండా, సంప్రదాయ కళల పరిరక్షణలో యువత భాగస్వామ్యాన్ని చాటిచెప్పాయి. సంస్కృతి, సాహిత్యం, కళల సమన్వయంతో సాగుతున్న ఆవకాయ్ ఉత్సవాలు పర్యాటకులకు, నగర ప్రజలకు సరికొత్త అనుభవాన్ని అందించాయి.

# జగన్ దుర్మార్గుడు...నయవంచకుడు.

**విజయవాడ రూరల్ మేజర్ న్యూస్ :** మాజీసీఎం జగన్మోహన్ రెడ్డి దుర్మార్గుడు, నయవంచకుడు అని, నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై తన మనసులో ఉన్న విషాన్ని వెళ్లగక్కాడని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలంలోని గొల్లపూడిలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు శనివారం మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి విషపు వ్యాఖ్యలు, ఆయన విషపు మనస్తత్వానికి వ్యతిరేకిస్తూ అప్పట్లోనే వైసీపీ నుంచి బయటకు వచ్చినట్లు స్పష్టం చేశారు. పేనుకు



పెత్తనం ఇచ్చినట్లు ఒక్క అవకాశం అంటూ అడిగిన జగన్మోహన్రెడ్డికి అధికారం అప్పగించిన కారణంగా అసెంబ్లీలో అప్పట్లో బిల్లు పెట్టారని అన్నారు. అప్పట్లోనే ఆ బిల్లును తను వ్యతిరేకించినట్లు స్పష్టం చేశారు. జగన్మోహన్ రెడ్డికి మన ప్రాంతం పట్ల పూర్తిగా ద్వేషం ఉందన్నారు. ఏపీకి తలమానికమైన ప్రాజెక్టులు పోలవరం, భోగాపురం ఎయిర్పోర్ట్ పూర్తి కావడంతో విశాఖలో డేటా సెంటర్, రాయలసీమలో కంపెనీలు వస్తున్నాయని ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఆంధ్రుడు సంతోషపడుతున్నారన్నారు. సీఎంగా పనిచేసి, ఒక రాజకీయ నేపథ్యం గల కుటుంబం నుంచి వచ్చిన జగన్మోహన్ రెడ్డి సిగ్గు శరం లేకుండా మన ప్రాంతంపై విమర్శలు చేస్తున్నాడని అన్నారు. ఇక్కడి వైసీపీ నాయకులు అతనితో ఏకీభవించి ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తారా..? ఈ ప్రాంతానికి ద్రోహులుగా మిగిలిపోతారా? అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన ఓ ప్రెస్ మీట్ లో ఇక్కడి మాజీమంత్రి కూడా అమరావతికి అనుకూలంగా ప్రజలు తీర్పునిచ్చారు. దీనితో మా వైఖరి మార్చుకుంటున్నామని, అమరావతికి తాము అనుకూలం అని ప్రకటించారన్నారు. కానీ నిన్న మీడియా సమావేశంలో జగన్మోహన్ రెడ్డి తాము అమరావతికి పూర్తిగా వ్యతిరేకం అని, మళ్ళీ వైసీపీ అధికారంలోకి వస్తే గతంలో అమరావతికి ఏ గతి పట్టిందో మళ్ళీ అదే విధంగా వ్యవహరించడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం అయిందన్నారు. కాబట్టి ఈ ప్రాంతంలో ఉన్న వైసీపీ నాయకులను దీనిపై ప్రజలు బహిరంగంగా ప్రశ్నించాలన్నారు. వైసీపీ నాయకులను బయట తిరగనివ్వకూడదన్నారు. ఒకనాడు పోరాటాలకు ఆంధ్రులు సిద్ధంగా ఉండేవారు. పొట్టి శ్రీరాములు నాయకత్వంలో పోరాడి ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సాధించామన్నారు. మళ్ళీ ఉమ్మడి ఏపీలో అక్కడ అభివృద్ధి చేసి, తెలంగాణ ఏర్పడి, భంగపడి మళ్ళీ నవ్యాంధ్రప్రదేశ్ ను మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుంటుంటే, మనలో ఉన్న వ్యక్తులే మన కళ్ళు పొడిచి, ఈ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ ఉన్నారని అన్నారు. ఇటువంటి వారందరికీ ఎదురు తిరగాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వైసీపీ నాయకులు దీనిపై స్పష్టత నివ్వాలని, లేకుంటే వారిని ఇక్కడి నుంచి తరిమికొట్టాలని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు పిలుపునిచ్చారు.

# తమ్మినేని వెంకటయ్య సేవలు మరువలేనివి

**వత్సవాయి జనవరి 10 మేజర్ న్యూస్:** భూస్వాములు పెత్తందారుల యొక్క పెత్తనాన్ని అనిషివేయాలని ఎర్రజెండా రాజ్యం రావాలని కోరిన వ్యక్తి తమ్మినేని వెంకటయ్య అని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చిరుమామిళ్ల హనుమంతరావు అన్నారు. మండలంలోని పోలంపల్లి గ్రామంలో కామ్రేడ్ తమ్మినేని వెంకటయ్య 24వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. గ్రామ శాఖ కార్యదర్శి కంచర్ల నాగరాజు అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామ సెంటర్లో సిపిఎం పార్టీ జెండాను మండే పూడి చంద్రశేఖర్ ఎగరవేశారు. స్థూపాల వద్ద పార్టీ జెండాను తమ్మినేని రమేష్ ఎగరవేశారు. కామ్రేడ్ తమ్మినేని వెంకటయ్య,, కామ్రేడ్ దారెల్లి నాగేశ్వరరావు స్థూపాలకు పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సెంటర్ వద్ద నుంచి గ్రామంలో అన్ని బజార్లు తిరుగుతూ సిపిఎం పార్టీ జెండాలు పట్టుకొని పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, ఉత్సాహ వంతులు, పార్టీ సభ్యులు, సాను భూతిపరులు, పాటలతో గ్రామంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమామిళ్ల హనుమంతరావు, మండెపూడి చంద్రశేఖర్ మాట్లాడుతూ పోలంపల్లి గ్రామ అభివృద్ధికి తోడ్పడిన వ్యక్తి తమ్మినేని వెంకటయ్యని అన్నారు. ఆయన ఐదు సంవత్సరాలు సర్పంచ్‌గా, ఎంపీటీసీగా, పని



చేశారని అన్నారు సాగర్ నీటి కోసం పోరాడిన వ్యక్తి వెంకటయ్యని పేర్కొన్నారు. ఆయన రైతాంగ పోరాటంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. 24 సంవత్సరాల నుండి వెంకటయ్య వర్ధంతి జరుపుకుంటున్నామంటే పేదల రాజ్యం కష్టజీవుల కాలం రావాలని కోరుకునేది ఒక సిపిఎం పార్టీ అని అన్నారు. కార్మికుల, కర్షకుల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పోరాడేది సిపిఎం పార్టీ అని కొనియాడారు.

## సంక్రాంతి సంబరాలలో భాగంగా వాలీబాల్ పోటీలు ప్రారంభం



**పమిడిముక్కల మేజర్ న్యూస్:** సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండల పరిధిలోని హనుమంతపురం గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ లింగమనేని బాబురావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఈ పోటీలను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా సతీమణి వర్ల విశ్రమ ప్రారంభించారు. ఈ ప్రారంభ వేడుకలలో కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, శాసనమండలి మాజీ సభ్యులు యలమంచిలి బాబు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, కృష్ణాజిల్లా తెలుగు యువత అధ్యక్షుడు దండమూడి చౌదరి, కృష్ణాజిల్లా మహిళ అధికార ప్రతినిధి మైనేని ఇందిర, జడ్పిటిసి మాజీ సభ్యులు మోటూరి వెంకటసుబ్బయ్య, నిర్వాహకులు సుంకర ప్రవీణ్, బొబ్బా ప్రకాష్, లింగమనేని వెంకట రామయ్య, కొల్లి వెంకట ప్రసాద్, చోరగుడి గ్రామ సర్పంచ్ కందిమళ్ళ పూర్ణ కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లిపర బాబ్జి, కందిమళ్ళ సుబ్రహ్మణ్యేశ్వరరావు, చిగురుపాటి కృష్ణారావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వర్గీయమండలి శత జయంతి క్యాలెండర్ ఆవిష్కరణ



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** తెలుగు జాతి రత్నం, దివిసీమ పునర్నిర్మాత, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వంతెన సెంటరులోని ఎంవీ కృష్ణారావు విగ్రహం వద్ద శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో ఎంవీ కృష్ణారావు శత జయంతి -2026 నూతన క్యాలెండరును ఆవిష్కరించారు. కృష్ణారావు విగ్రహానికి శత జయంతి కమిటీ ప్రతినిధులు, విశ్రాంత ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలి వెంకట కృష్ణారావు శత జయంతి కమిటీ, గాంధీ క్షేత్రం, మండలి అభిమానుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు లతోపాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

## విజ్ఞాన విహార పాఠశాలలో సంక్రాంతి వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పాఠశాలలకు సంక్రాంతి సెలవుల నేపథ్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలను పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు నాగ సూర్య తేజ ఆధ్వర్యంలో విజ్ఞాన విహార పాఠశాలలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఈ సందర్భంగా బాల బాలికలు నూతన వస్త్రాలను ధరించి రంగురంగుల రంగవల్లులను తీర్చిదిద్దారు. ముగ్గుల మధ్యలో సాంప్రదాయ బద్ధంగా గొబ్బెమ్మలు అలంకరించి ఆటపాటలు తో కేరింతలు కొట్టారు. భోగిమంటలు వేయడంతో ప్రారంభించిన కార్యక్రమంలో పిల్లలు గాలిపటాలు ఎగరవేయడంతో, బొమ్మల కొలువుతో, భోగిపళ్ళతో, హరిదాసుల వేషాలతో భారతీయ సంప్రదాయానుసారంగా గోపూజ కూడా జరిగింది.

## ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఎన్డీయే కూటమి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి వారం క్రమం తప్పకుండా 'ప్రజాదర్బార్' కార్యక్రమం నిర్వహిస్తుందని టిడిపి నాయకులు వెల్లడించారు. ..ప్రజా సమస్యల పరిష్కా రంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు పశ్చిమ నియోజకవర్గంలో ప్రతివారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్ గణపతి రావు రోడ్డులో గల ఎంపీ కేశినేని శివనాథ్ క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి టిడిపి నాయకులు ప్రజాదర్బార్ నిర్వహించారు ప్రజాదర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలపై అర్జీలతో తరలిరావటం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమ స్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు అందించారు. కొన్ని అర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు.

# అమ్మవారి విరాళాలకు ప్రైవేటు ఉత్సవ కమిటీ టోకరా...

## 400 ఏళ్ల చరిత్ర కలిగిన మూలవిరాట్లకు రక్షణ కరువు..!!

## శ్రీ తిరుపతమ్మ పేరుతో ప్రైవేటుగా చందాల వసూళ్లు

## అమ్మవారి సేవ ముసుగులో భక్తుల విరాళాలు గోల్ మాల్

## చోద్యం చూస్తున్న ఆలయ అధికారులు



**జగ్గయ్యపేట జనవరి 10 మేజర్ న్యూస్ :** పట్టణంలోనే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి రంగుల మండపం వద్ద అమ్మవారి భక్తులు చెల్లించిన విరాళాలను ప్రైవేటు ఉత్సవ కమిటీ టోకరా పెట్టే ప్రయత్నాలు జరుగుతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ ఆదేశాలతో దేవాదాయ శాఖ అధికారులు ప్రభుత్వ ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసినప్పటికీ ప్రైవేటు ఉత్సవ కమిటీ వారు ఆ ప్రదేశంలో హల్చల్ చేయడంతో పలు అనుమానాలకు దారితీస్తోంది. 400 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ తిరుపతమ్మ గోపయ్య సహదేవతల మూలవిరాట్ల ప్రాంతంలో ప్రత్యేక రిజర్వు పోలీసులతో సంరక్షణ చర్యలు చేపట్టడంలో దేవాదాయ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని భక్తులు వాపోతున్నారు. శ్రీ తిరుపతమ్మ రంగుల వేదిక వద్ద ఒక గుమస్తా ఒక హోంగార్డుతో సరిపెట్టారు అని పూజారులుగా ఉన్నవారు కూడా ప్రైవేటు వ్యక్తులతో జతకట్టి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 17వ శతాబ్దం నాటి శ్రీ తిరుపతమ్మ గోపయ్య సహదేవతల విగ్రహ మూలవిరాట్లను ప్రపంచంలోనే రెండేళ్లకు ఒకసారి బయటికి తీసుకువచ్చే ఆనవాయితీ ఒక పెనుగంచిప్రోలులోని శ్రీ తిరుపతమ్మ ఆలయానికి ప్రత్యేకత సంతరించుకుంది. మూలవిరాట్లుగా ఉన్న విగ్రహాలను రెండేళ్లకు ఒకసారి నెల రోజుల పాటు భక్తులు నేరుగా తాకే అవకాశాన్ని స్వామి వారులను రంగుల వేయిస్తూ జగ్గయ్యపేటలో అందుబాటులో ఉంచుతారు. అదే పద్ధతి ప్రకారం ఈ ఏడాది కూడా జగ్గయ్యపేటకు రంగుల ఉత్సవం బయలుదేరి రావడం జరిగింది. 17వ శతాబ్దంలో ఏర్పాటు చేసిన ఉత్సవ విగ్రహాలు ఎంతో మహిమ కలిగి ప్రసిద్ధి చెంది అనేక రాష్ట్రాలలో భక్తులు కలిగి ఉన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల ఉత్సవ విగ్రహాల ప్రదర్శనలు ఇతర ఇతర పర్వదినాలలో జరిగే కార్యక్రమాలకు దేవాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయటం జరుగుతుంది. అయితే ఈ విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతంలోని స్వామివారి స్థలాన్ని కొందరు ఆక్రమించుకోగా మిగిలిన చిన్నపాటి గది ఇరుకుగా ఉంది. ఇలాంటి పరిస్థితిలో కూడా




సరైన రక్షణ చర్యలు లేవు. అమ్మవారి హుండీ వద్ద గుమస్తా పర్యవేక్షణ వేదిక ముందు హోంగార్డ్, విగ్రహాల వద్ద పూజారులు మాత్రమే పని చేస్తున్నారు. ఆలయం మూసిన తర్వాత ఒక్క హోంగార్డుతోనే రక్షణ చర్యలు కనిపిస్తున్నాయి. భక్తులు స్వామివారి విగ్రహాలను స్వయంగా తాకే అవకాశాలు ఉన్నందున పెద్ద ఎత్తున భక్తుల సంఖ్య రోజుకి పెరగటంతో పలు ఇబ్బందులు రానున్నాయి. దీనిని ఆశరా చేసుకొని కొందరు ప్రైవేటు వ్యక్తులు వ్యాపార తరహా కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధీనంలో ఉన్న శ్రీ తిరుపతమ్మ ఆలయ పేరుతో కొందరు ప్రైవేటు వ్యక్తులు చందాలను వసూలు చేయటం కూడా ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఎంతో ప్రాచీనయం చెందినటువంటి ఉత్సవ విగ్రహాలకు పూర్తిస్థాయిలో రౌండ్ ది క్లాక్ తరహాలో ప్రత్యేక పోలీస్ సిబ్బందిని నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా శ్రీ తిరుపతమ్మ రంగుల మహోత్సవ వేదిక వద్ద భక్తులు చెల్లించే విరాళాలను ప్రైవేట్ వ్యక్తులు దోపిడి చేయకుండా ఆలయ అధికారులు ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని అమ్మవారి భక్తులు కోరుతున్నారు.

# సుధాకర్ మహీత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** సుధాకర్ మహీత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు బాలాజీ నగర్ కృష్ణలంక శాఖలో ఘనంగా జరుపుకున్నారు. సంస్కృతి సంప్రదాయాన్ని గౌరవిస్తూ తెలుగు వారు జరుపుకునే ముఖ్యమైన పండుగ సంక్రాంతి దీనిలో భాగంగా భోగి పండుగకు చిహ్నంగా బొమ్మల కొలువు భోగిమంటలు నిర్వహించారు. సంక్రాంతి లక్ష్మిగా ముగ్గుల పోటీలు హరిదాసులు మొదలైనవి నిర్వహించారు. విద్యార్థులకు సంక్రాంతి పండుగ పట్ల అవగాహన పండుగల ప్రాముఖ్యత విశిష్టత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ వరలక్ష్మి, డీన్ సురేష్ కుమార్ తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.


# స్టార్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని స్టార్ విద్యాసంస్థల వారిచే శనివారం సన్ స్టార్ స్కూల్ ప్రాంగణంలో స్టార్ విద్యాసంస్థల విద్యార్థినిలకు ఉత్సాహపూరిత వాతావరణంలో ముగ్గుల పోటీలు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు సభను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ,ముగ్గుల పోటీ విశిష్టత,రంగవల్లుల ప్రాధాన్యతలను విద్యార్థినిలకు వివరించారు. ముగ్గుల పోటీలు ఉత్సాహభరితంగా ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగాయి. పలు రకాల నమూనాలతో ముగ్గులను ఆకర్షణీయంగా, తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చాటి చెప్పేలా మహిళలు రెట్టించిన ఉత్సాహంతో ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి 5000 రూపాయిలు,ద్వితీయ బహుమతి 3000 రూపాయిలు,తృతీయ బహుమతి 1000 రూపాయిలుతో పాటు 7గురికి ప్రోత్సాహక బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెడన ఎంఎల్ఏ కాగిత కృష్ణ ప్రసాద్,కొనకళ్ళ బుల్లయ్య, పి.ఛాయ దేవి,పద్మజ,కరెడ్ల సుశీల,శ్రీదేవి,వాణి. రంగమణి,నూర్జహాన్,వసంత, ట్రాఫిక్ సి ఐ రాజు, ట్రాఫిక్ కానిస్టేబుల్ రమేష్, అకడమిక్ మెంటర్ శ్రీరామ్, డైరెక్టర్ అయ్యప్ప స్వామి, స్టార్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం. ఎల్. ఆదిత్య సన్ స్టార్ స్కూలు ప్రిన్సిపల్స్, స్టార్ సంస్థల ఉపాధ్యాయలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సుధాకర్స్ ఐడియల్ స్కూల్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక సుధాకర్స్ ఐడియల్ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. విద్యార్థులకు రంగవల్లు పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా వస్త్రాలంకరణతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ రంగవల్లులతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కైట్స్ ఫెస్టివల్‌లో భాగంగా విద్యార్థులు పతంగులను ఎగురవేస్తూ ఎంజాయ్ చేశారు. కార్యక్రమానిక ముఖ్య అతిథులుగా చైర్మన్ సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రామకోటేశ్వరరావు పాల్గొని సంక్రాంతి పండుగ ప్రత్యేకత గురించి విద్యార్థులకు వివరించారు. చిన్నారులు పండుగ సందర్భంగా వివధ వేషధారణలతో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు ప్రోత్సహించారు.



## పటమట నారాయణ ఇఎం ఈకిడ్జ్ & ఈ చాంప్స్‌లో సంక్రాంతి వేడుకలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్థానిక పటమట నారాయణ ఇఎం పాఠశాలలో ఈకిడ్జ్ & ఈ చాంప్స్ సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయం దుస్తుల్లో కేరింతలు కొడుతూ అలరించారు. సంక్రాంతి భోగి మంటలను వేసి ఆనందోత్సాహాలతో గడిపారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా క్లస్టర్ ప్రిన్సిపాల్ ముత్తా రెడ్డి పాల్గొని మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో పండుగలకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ పండుగలలో సంక్రాంతి ఒక ప్రధానమైనది. ప్రకృతితో, వ్యవ సాయంతో మన జీవితం ఎంతగా ముడిపడి ఉందో గుర్తు చేసే పండుగే సంక్రాంతి. రైతుల కష్టానికి ఫలితం దక్కే ఈ సమయంలో, గ్రామాలు, నగరాలు అన్నీ పండుగ శోభతో ఉట్టిపడుతుంటాయి. సంక్రాంతి రాగానే ప్రతి ఇల్లు శుభ్రతతో మెరిసిపోతా యని పండు విశిష్టత గురించి చిన్నారులకు తెలియజేశారు. పేరెంట్స్ కి రంగోలి పోటీ కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కిడ్జ్ కోఆర్డినేటర్ సరళ, ఇ చాంప్స్ కోఆర్డినేటర్ జహూర్ ఫాతిమా ఖాన్, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు, వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

19 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999